మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 167 | 15 శుక్రవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

వారానికి రెండు రోజులు

వర్క్ ఫ్రమ్ హోమ్

వారానికి ఒకరోజు నో వెహికిల్ డే

సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన

02



## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన

న్యూఢిల్లీ,మే14నేషనలిస్ట్ వాయిస్

దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా- నగర్ హవేలి- దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది.

# చివరిగింజ వరకు కొంటాం

- రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలిసి పాలేరు ధాన్యం కనుగోళ్ల పరిశీలన



02

# పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

వారానికి ఓ సారి

వెహికిల్ హాలిడే ప్రతిపాదన

వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో

సుదీర్ఘ చర్చ

మంత్రులు సైకిళ్లపై

సచివాలాయానికి రావాలసి సూచన

ప్రజలకు అవహ్యాన


కల్పించాలని నిర్ణయం



02

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

- తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్



02

## పొదుపు మంత్రంపై మహా సిఎం వినూత్న ప్రయోగం

రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై విధాన సభకు పయనం

02



## నీట్-యూజీ2026 రద్దు...

# మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



02


## వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ

ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్

న్యూఢిల్లీ,మే14నేషనలిస్ట్ వాయిస్

ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.



వివరాలు 2లో



## భద్రాద్రిని దర్శంచుకున్న తుమ్మల ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

భద్రాద్రి కొత్తగూడెం,మే14నేషనలిస్ట్ వాయిస్

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు.

వివరాలు 2లో

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

02

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు



# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

హైదరాబాద్,మే14నేషనలిస్ట్ వాయిస్

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది.



వివరాలు 2లో

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

**హైదరాబాద్,మే14నేషనలిస్ట్ వాయిస్**

నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

**న్యూఢిల్లీ,మే14నేషనలిస్ట్ వాయిస్**

దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది.ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

## చివరిగింజ వరకు కొంటాం

**ఖమ్మం,మే14నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

మొదటిపేజీ తరువాయి

సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ఙక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

## పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

**అమరావతి,మే14నేషనలిస్ట్ వాయిస్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## పొదుపు మంత్రంపై మహా సిఎం వినూత్న ప్రయోగం

**ముంబై,మే14నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియా సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్రోల్, గ్యాస్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ఇటీవల భారతదేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు మోదీ పిలుపును ఆహ్వానించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక అడుగు ముందుకేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కార్ల కాన్వాయ్‌కి బదులుగా ద్విచక్రవాహనాలను ఎంచుకున్నారు. గురువారం మహారాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తన అధికారిక నివాసం నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై విధాన భవన్‌కు వెళ్లారు. సీఎంతో పాటు మంత్రి ఆశిష్ షెలార్, భద్రతా సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలపై శాసన మండలికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎక్స్ వేదికగా ఫడ్నవీస్ పోస్టు చేశారు. 'ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా దేశం కోసం ఇది నా వంతు సహకారం. ప్రతి ఒక్కరూ దేశం కోసం తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ ఆయన పోస్టు చేశారు. కాగా, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా ఆయన తన కాన్వాయ్‌ని 15 నుంచి కేవలం రెండు కార్లకు తగ్గించారు. తాజా కాన్వాయ్‌లో రేంజ్ రోవర్, టయోటా ఫార్చ్యూనర్ మాత్రమే ఉన్నాయి. ప్రధాని పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు కూడా తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకున్నారు. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులపై ఆంక్షలు విధించింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రోస్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులను వినియోగించాలని తెలిపింది. ప్రజలు కూడా కార్లలో కాకుండా బస్సులు, మెట్రోలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేసింది.

మొదటిపేజీ తరువాయి

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

**బీజింగ్,మే14నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

## వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు. సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలు పెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయని కోహ్లీ తెలిపాడు.

మొదటిపేజీ తరువాయి

## భద్రాద్రిని దర్శంచుకున్న తుమ్మల

గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

**హైదరాబాద్,మే14నేషనలిస్ట్ వాయిస్**

బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది.

# పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

## - కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు
## - సుబోధ్ గ్యాంగ్ పనిగా గుర్తించి అరెస్ట్
## - మీడియా ముందుకు ముగ్గురు దోపిడీ దొంగలు
## - రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు ఎస్పీ వివరణ

**కరీంనగర్,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**




కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్దిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝూర్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

# నాణ్యమైన విద్యకు నిలయం సర్కారు బడి: ఘనంగా ‘బడి బాట’.. టెన్త్ టాపర్లకు సన్మానం...

**ఏర్గట్ల, మే 14 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**





ఏర్గట్ల: మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో గురువారం “బడి బాట” కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణచారి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు నాణ్యమైన విద్య విద్యతో పాటు పోషకాహారం గల మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు యూనిఫాం ఉచితంగా అందిస్తున్నట్లు గ్రామస్థులకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు ర్యాలీలో చేసిన నినాదాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

**ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘనంగా సన్మానం**

పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమన్నీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన తొలి పదిమంది విద్యార్థులకు సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ నాగరాణి, విడిసి సభ్యులు విద్యార్థులను శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.సన్మానం పొందినవారిలో స్కూల్ టాపర్ వైష్ణవి, సందీప్, నిఖిత, రిశ్వంత్, అనుష్క,అక్షర , అయేషా సిద్దిక శృతి,రవీనా,ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిరుద్దిన్ ,ప్రసాద్,రాజశేఖర్,సుమిత్ర, ఎస్ శ్రీనివాస్, విజయ్,గంగాధర్, ప్రవీణ్,రాజేందర్, కె శ్రీనివాస్,నరేష్, గంగా మోహన్,కోమలి తదితరులు పాల్గొన్నారు

# వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

## - శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ
## - ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్

**న్యూఢిల్లీ,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**



ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు. సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలు పెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయని కోహ్లీ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. నా ఆటపై నమ్మకం పెట్టుకున్నా. ఎక్కువగా బౌండరీలు కొట్టేందుకు చూశా. ఖాళీల్లో బంతిని పంపా. అలాగే ఎప్పుడు సిక్స్‌లు కొట్టాలనే దానిపైనా స్పష్టతతో ఉన్నా. మ్యాచ్‌లో ఎప్పుడూ వెనకబడిపోకుండా ఉండేందుకు సింగిల్స్, డబుల్స్ పైనా దృష్టిపెట్టా. ఈ విషయాలు నన్ను సంతోషపెట్టాయి. రికార్డులను బ్రేక్ చేయడం సంగతి అటుంచితే.. నాకు ఆడటం ఇష్టం. నా మనసులోని భావం అదే. ఈ స్థాయిలో ఆడడమే ఎంతో గౌరవం. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. క్రికెట్‌పై నాకున్న ప్రేమ అది. మైదానంలోకి దిగితే మనసంతా అక్కడే ఉండిపోతుంది. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా. దేవుడి దయ వల్ల మంచి ఇన్నింగ్స్ ఆడగలిగా. అందుకు ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటా అని కోహ్లీ వెల్లడించాడు.

# మండలంలో అట్టహాసంగా విద్యా వారోత్సవాలు... -యంఈఓ: ఆనంద్ రావు

**ఏర్గట్ల, మే 14 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

ఏర్గట్ల: మండలంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ‘బడిబాట’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి. ఆనంద్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరాణి, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.?ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కూడిన నాణ్యమైన బోధనతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫాం అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం కోసం పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నామని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో వసతులు మెరుగుపడ్డాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

## వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం

**న్యూఢిల్లీ,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**

రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివసిస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కాగా, సోమవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె తిరిగివస్తుండగా సరస్వతీ విహార్ వద్ద ఒక స్లీపర్ బస్సు వచ్చి ఆగింది. బస్సు డోర్ వద్ద నిలబడి ఉన్న వ్యక్తి మొదట బాధితురాలిని టైమ్ అడిగి ఆ తరువాత బలవంతంగా బస్సులోకి ఎక్కించాడు. ఆ తరువాత బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నిందితులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధితురాలికి వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

## - డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

**హైదరాబాద్,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం– కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా.బడా బాబుల పిల్లలే టా÷–గ్గ్ ÷ట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటు న్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం

## ముగ్గురు సభ్యులతో కమిటీకి సీఎం ఆమోదం

**అమరావతి,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284




# జిల్లా ఎగుమతుల అభివృద్ధిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

"జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమం (డీఈహెచ్ యాక్టివేషన్ డ్రైవ్)" అంశం పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఎల్.ఏ.వి. అగర్వాల్ ఐఏఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా అభివృద్ధి చేయడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు కల్పించడం, ఎగుమతుల ప్రోత్సాహానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.జిల్లాలో ఉన్న వ్యవసాయ, హస్తకళా, టెక్స్టైల్, ఇతర ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాలు, తయారీ దారులకు అవసరమైన మార్గదర్శకాలను అందించి ఎగుమతుల పెంపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జియో ఇండస్ట్రియల్ నరసింహ మూర్తి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ ఆఫీసర్ స్వామి పాల్గొన్నారు.



# తాడేపల్లిగూడెండైమండ్స్ లయన్స్ నూతన కమిటీ

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ నూతన కమిటీని (2026 -27) గురువారం ప్రకటించారు.అధ్యక్షులుగా లయన్ చెన్నా రెడ్డి సతీష్, కార్యదర్శిగా లయన్ ఎస్వీసి సత్తిబాబు, ట్రెజరర్ గా లయన్ కాళ్ల గోపి కృష్ణ ఎంపిక అయ్యారు. క్లబ్ వివిధ ఛైర్ పర్సన్స్ గా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు,లయన్ మద్దూకూరి మెహర్ ప్రసాద్, లయన్ కొప్పిశెట్టి రమణయ్య, లయన్ కోనా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా లయన్ మానేపల్లి వెంకట సునీల్ కుమార్, లయన్ వేగేశ్న రామరాజు, అడ్మిన్ లయన్ ఇంద్రవాణి,డైరెక్టర్స్ గా గొర్రెల శ్రీధర్. కోనా శ్రీనివాస్, గన్నమని దొరబాబు, జొన్నల సతీష్,యర్రా నవీన్ కుమార్, కెవి బాబు, కోటి విజయ్ కిషోర్, అంబికా కొత్త సుభద్ర, డాక్టర్ నూకల దుర్గ తదితరులు ఎంపికయ్యారు. పూర్తి కమిటీ జులై 1 వతేదిన ప్రకటిస్తామని వివరించారు.





# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పట్టణ ఎస్ఐ నాగరాజు కానిస్టేబుల్ బాలచంద్రరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం పట్టణంలో అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు గురువారం నిర్వహించిన మెరుపు దాడిలో పట్టణ ఎసై నాగరాజు, కానిస్టేబుల్ బాలచంద్రరావు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కడకట్ల ప్రాంతానికి చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. దీనిపై అమ్మాయి తల్లిదండ్రులు పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత అమ్మాయి ఏలూరులో దొరికింది. పోలీసులు ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. మూడు రోజుల తర్వాత పట్టణ ఎస్ఐ నాగరాజు ప్రేమికుడిని, అతని తల్లిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అత్యాసారం కేసు పెడతామని బెదిరించారు. అలా జరగకుండా ఉండాలంటే రూ. 2 లక్షలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఈ డబ్బును అమ్మాయి కుటుంబ సభ్యుల తరపున అడుగుతున్నట్లు బాధితులను నమ్మించాడు.

తమది నిరుపేద కుటుంబమని, అంత డబ్బు ఇచ్చుకోలేమని చెప్పినప్పటికీ, ఎస్ఐ నాగరాజు ప్రతిరోజూ ప్రేమికుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేదించసాగారు.

అయితే అమ్మాయి కుటుంబం డబ్బులు డిమాండ్ చేయడం లేదని, ఎస్ఐ



నాగరాజు తన స్వార్థం కోసం వారి పేరు వాడుకుంటున్నారని ప్రేమికుడు, అతని తల్లి గ్రహించారు. అంత మొత్తం చెల్లించలేనని చెప్పడంతో, ఎస్ఐ నాగరాజు చివరకు రూ. 70 వేలు ఇస్తే కేసు సెటిల్ చేస్తానని బేరమాడటంతో ఒప్పుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని ప్రేమికుడి తల్లి ఏలూరు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. దీనిలోభాగంగా గురువారం రూ 70 వేలు లంచం ఇస్తుండగా ఎస్ఐ పెరూరి నాగరాజు తరపున పోలీస్ కానిస్టేబుల్ వెంపల్లి బాలచంద్రరావు లంచం సొమ్ములు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# బచ్చల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

## - పార్టీ బలోపేతానికి ఆయన కృషి అభినందనీయం: - టీడీపీ నాయకులు





**టి. నర్సాపురం, మే 14:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో జిల్లా సెక్రెటరీ గుమళ్ళ నాగార్జున, పోలవరం నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు చిలకా సుబ్బు, జనసేన యువ నాయకులు పింగుల మధు, నారాపాం దుర్గారావు, బోక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు తెలుగు యువత,గ్రామ కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిర్రి బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపి రాష్ట్ర కార్యదర్శి రవి కొండపల్లి

**టి. నర్సాపురం:మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన రవి కొండపల్లి, పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జయ్యావరపు శ్రీరామూర్తితో కలిసి ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భేటీ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా టి. నర్సాపురం మండలంలో కూటమిని మరింత బలోపేతం చేయడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడం వంటి అంశాలపై ఎమ్మెల్యే బాలరాజు పలు సూచనలు చేశారు.అనంతరం రవి కొండపల్లి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# అర్బన్ ఛాలెంజ్ ఫండ్ విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

అర్బన్ ఛాలెంజ్ ఫండ్" అమలు విధి విధానాలపై కమిషనర్ ఫర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డా. టి.కే. శ్రీదేవి గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏతో పాటు జిల్లా కలెక్టర్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులు, అమలు విధానాలు, సంబంధిత నియమ నిబంధనలు, సమగ్ర డీపీఆర్ (డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారీపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి నిధులు మంజూరు కానున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిధులతో నగర మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, ఈ ఈలు రవి కుమార్, సంతోష్ బాబు, మహేందర్, మాధవీలత, కేడబ్ల్యూఎఫ్ ప్రతినిధి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తాటి వనంలో యువకుడి దారుణ హత్య

## ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ఎల్కతుర్తి మండల కేంద్రం లోని తాటి వనంలో యువకుడు దారుణ హత్య కు గురైన ఘటన గురువారం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గొడిశాల వినయ్ కుమార్ (30) ప్రతిరోజు లాగే తన వృత్తి అయిన కళ్ళు గీసే పనిలో నిమగ్నమై ఉన్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అక్కినేపల్లి అఖిల్ కళ్ళు కావాలని అడగగా వినయ్ కుమార్ కళ్ళు ఇచ్చాడు. అనంతరం అక్కడే కూర్చొని కళ్ళు తాగుతున్న అఖిల్ కొంతసేపటికి తరువాత విజయ్ కుమార్ తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. తన భార్యతో అక్రమ సంబంధం ఉందంటూ ఆరోపిస్తూ తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో వినయ్ కుమార్ పై దాడి చేసినట్లు మృతుడి భార్య గొడిశాల శ్వేత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దాడిలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్న విజయ్ కుమార్ ను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హత్య కు ఉపయోగించిన



ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య శ్వేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దేవన్నపేట లో బడిబాట కార్యక్రమం నిర్వహణ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

బడి బాట కార్యక్రమములో భాగంగా గురువారం దేవన్నపేట గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించడం జరిగినది అనంతరం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీటింగ్ ను ఏర్పాటు చేయగా ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరము 2025 26 ఎస్ ఎస్ సి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత రావడం జరిగిందనీ అన్నారు. మీరు కూడా మన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నమోదును పెంచాల్సిన అవసరం ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులను మోటివేట్ చేసి మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చేట్టుగా చూడాలని కోరారు. పాఠశాలలో ఉన్న వివిధ రకాల అధునాతన సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సురేఖ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎపిపిసి చైర్మన్ సునీత, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# ఐదు ఐ-పాడ్ లు స్వాధీనం..

## - నిందితుడు అరెస్టు

## - గంటల వ్యవధి లోనే చోరీ కేసు ఛేదించిన కే యు పోలీసులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

నాలుగు గంటల్లోనే చోరీ కేసు ను ఛేదించి ఐదు ఐ-పాడ్ లు స్వాధీనం చేసుకున్నట్లు కాకతీయ యూనివర్సిటీ పోలీసు అధికారులు తెలిపారు. రెండు లక్షల రూపాయల విలువ చేసే నాలుగు ఆపిల్, ఒక లెనోవో ఐ -పాడ్ లను నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 13న హసన్ పర్తి మండలం భీమారం ప్రాంతం లోని విన్ మారుతి వాహన షోరూంలో చోరీ జరిగినట్లు మల్లేపల్లి భూపాల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ నెల 12 రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షోరూం లోకి చొరబడి ఐదు ఐ -పాడ్ లను అపహరించారు.






ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి నాలుగు గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు జగదీష్ పరమేశ్వర్ కూలీగా పని చేస్తూ ప్రస్తుతం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీప ఫుట్‌పాత్ లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. అసలు స్వగ్రామం మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ ప్రాంతమని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా న్యాయ మూర్తి ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసును ఛేదించిన కాకతీయ యూనివర్సిటీ సీఐ రవి కుమార్, ఎస్సై విజయ్ కుమార్ తో పాటు నేర పరిశోధన సిబ్బందిని నగర పోలీసు కమిషనర్, సెంట్రల్ జోన్ డిసిపీ , హనుమకొండ ఎసిపి లు అభినందించారు.

# తెలంగాణ పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయ్ గురువారం ప్రారంభించారు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ మ్యూజియం మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటు లో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల కు సంబంధించిన ఛాయా చిత్రాలు, ప్రత్యేక ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పర్యాటక ప్రాంతాల విశేషాలు, సందర్శనకు సంబంధించిన సమాచారం, పర్యాటకులకు అవసరమైన బ్రోచర్లు, సమాచార పుస్తకాలను కూడా మ్యూజియంలో అందు బాటులో ఉంచారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ మొబైల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి ఎ. శ్రీనివాస్ కుమార్, ఎన్ఐసీ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. అయూబ్ అలీ, టీజీవో అధ్యక్షుడు జగన్ మోహన్, రాజేష్, ప్రవీణ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.






# ఏసీబీకి చిక్కిన దుగ్గొండి ఆర్ ఐ రాంబాబు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

వారసత్వ భూమి మ్యుటేష న్ కోసం లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మధిర గ్రామానికి చెందిన లొల్లటి రాజు తన తండ్రి మరణాంతరం, వారికి ఉన్న 27 గుంటల వారసత్వ భూమిని తన పేరుపై మార్పిడి (మ్యుటేషన్) చేయించుకోవాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి దుగ్గొండి మండల ఆర్ఐ రాంబాబు రూ.10 వేలు లంచం డిమాండ్ చేశారు. పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా పని కాకపోవడం, అధికారి లంచం కోసం పట్టుబట్టడం తో బాధితుడు రాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అధికారుల వ్యూహం ప్రకారం బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజు నుంచి ఆర్ ఐ రాంబాబు రూ.10 వేలు తీసుకుంటుండగా, ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలోని బృందం ఆకస్మిక దాడి చేసి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి చేతుల నుంచి నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, ఆయన పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

## - సీఐ మహేందర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హసన్‌పర్తి సీఐ ఆకునూరి మహేందర్ గురువారం మండలం లోని మడిపల్లి గ్రామ సహకార కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం నిల్వ, రవాణా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రైతుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర సిబ్బందికి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, రైతులతో మర్యాదపూర్వకంగా



# సుంగాపూర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన అజ్మీరా శ్యామ్ నాయక్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 14(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని సుంగాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గురువారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదిలాబాద్ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కర్మన్ కార్ బ్రీజ్ లాల్‌తో కలిసి ఆయన సాంప్రదాయబద్ధంగా రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆయన, వారి ఇంట నూతన ఉత్సాహం నిండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.ఈ వేడుకలో సుంగాపూర్ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ప్రేమ్, ధోడంద సర్పంచ్, కాంట్రాక్టర్ గోవింద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# డీజీపీని మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ సీపీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర నూతనం గా డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సివి ఆనంద్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ డీజీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరు సంబందించిన వివరాలను డీజీపీ వరంగల్ సీపీని అడిగి తెలుసుకున్నారు.




# చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం

## రెండున్న గంటలపాటు నిలిపివేత

**నల్లగొండ,మే14(నేషనలిస్ట్ వాయిస్)**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రైయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ట్రైన్‌లో ఫ్యాన్లు, ఎసిలు పనిచేయకపోవడంతో నానాయాతన పడ్డారు.

# ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణపై రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం

**బాపట్ల : మే 14 ( నేషనలిస్ట్ వాయిస్ )**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జిల్లాలో సమర్ధంగా సాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ తెలిపారు.ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణపై పలు రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.సంక్షిప్త సవరణ జాబితా రూపొందించడానికి 2002 నాటి ఓటర్ల జాబితాను 2024 ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గం విడిపోయిన తర్వాత ఐదు నియోజకవర్గాలలోని 20 మండలాలలో 10,50,374 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారన్నారు.వారిలో 5,11,325 మంది పురుషులు కాగా,మహిళా ఓటర్లు 5,38,981 మంది ఉన్నారని,ఇతరులు 68 మంది ఉన్నారన్నారు.జిల్లాలో 1,212 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 6.53 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేశామన్నారు. జాతీయస్థాయి ఎన్నికల కమిషన్ కు 1,260 ఫిర్యాదులు రాగా,1,255 ఫిర్యాదులను పరిష్కారించామన్నారు.డబల్ ఎంట్రీలుగా ఉన్న ఓటర్లను తొలగించామని తెలిపారు.గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 27,520 అర్జీలు రాగా,23,320 అర్జీలను పరిష్కారించామని కలెక్టర్ చెప్పారు.3,711 అర్జీలను తిరస్కరించామని,కేవలం 489 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఓటర్ల జాబితాను నరిపోల్చుతున్నామన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ జీ.గంగాధర్ గౌడ్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ రఫీ,రాజకీయ పార్టీల నాయకులు సీ.హెచ్.గంగయ్య,ఆట్ల బాలాజీ రెడ్డి,డి.రవి,రామకృష్ణ,ఐ.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ప్రస్తుతానికి నిలిపివేత
- పరిశ్రమల స్థాపనకు భూముల కొరత ప్రధాన అడ్డంకి
- 30 మందికి రూ. 22 లక్షల విలువైన సిఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ
- క్యాంపు కార్యాలయంలో కిక్కిరిసిన గ్రీవెన్స్ సెల్








**ఏలూరు, మే 14:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా అభివృద్ధి కోసం పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడటం దురదృష్టకరమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొయ్యలగూడెం వద్ద ఏర్పాటు చేయాలనుకున్న నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టును ప్రస్తుతానికి విరమించుకున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. “90 శాతం మంది రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, కొందరు స్థానిక నేతలు ప్రజల్లో అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది“ అని ఆయన వివరించారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు భూముల కొరత ఒక సవాలుగా మారిందని ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆసక్తితో ఉన్న ‘కోకో సిటీ‘ ఏర్పాటుకు భూముల పరిశీలన జరుగుతోందని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు వచ్చాయని, మరిన్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పొగాకు రైతులు లాభదాయకమైన పామాయిల్ సాగు వైపు మళ్లాలని, ప్రస్తుతం గెలలకు రికార్డు స్థాయి ధర లభిస్తోందని సూచించారు.జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

లబ్ధిదారులకు రూ. 22 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. గత 23 నెలల్లో సుమారు 1200 మందికి ఈ సాయం అందించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా బీసీ హాస్టల్స్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని, ఏలూరు పబ్లిక్ లైబ్రరీ పనులను ఈ ఏడాదే ప్రారంభిస్తామని చెప్పారు.ఉపాధి హామీ నిధులతో ప్రతి పల్లెకూ రోడ్డు సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికే 56 స్మశాన వాటికలకు నిధులు మంజూరై, పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎంపీ, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం పెదపాడు మండలం కొత్తూరు వెళ్లిన ఎంపీ, ఇటీవల మరణించిన టీడీపీ నేత గోవిందరావు తండ్రి ఆవల పెద్ద సోమయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

## - నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**

ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

# జీవి మాల్ రోడ్డులో ఆక్రమణల తొలగింపును వేగవంతం చేసిన మున్సిపల్ అధికారులు

## - కమిషనర్ ఏసుబాబు ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపునకు కొలతలు వేసిన అధికారులు






**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం పట్టణంలోని జీవీ మాల్ రోడ్డు విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపును మున్సిపల్ అధికారులు వేగవంతం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది గురువారం జీవీ మాల్ రోడ్డులో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. రోడ్డు మార్జిన్‌ను ఆక్రమించి నిర్మించిన గృహాలు, దుకాణాలు, ఇతర నిర్మాణాలను గుర్తించి కొలతలు వేశారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ జీవీ మాల్ రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరించేందుకు ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గటంతోపాటు ప్రజలకు, వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఆక్రమణల్లో ఉన్న గృహ యజమానులకు, వ్యాపారులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన క్లియరెన్స్ ప్రక్రియ చేపడుతున్నామని వివరించారు. ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు గడువు ఇస్తున్నామని, లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం తొలగింపు చర్యలు చేపడతామని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజరాజేశ్వరి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వీరమల్లు జగదీశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

# మే 15న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 14(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం, పెండింగ్ వేతనాల విడుదల, పని దినాల పెంపు, కార్మిక వ్యతిరేక విధానాల రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం మే 15న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్‌ను ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిస్తోంది.గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడేందుకు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పని చేసిన కూలీలకు వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలి. ప్రతి కుటుంబానికి 200 రోజుల పని, కనీస వేతనం రూపాయలు 600 ఇవ్వాలి.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని కోరుతున్నాము.గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మే 15 గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయగలరు.ముంజం ఆనంద్ కుమార్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ బోర్కుట్ రాజేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కూలీలు పాల్గొనారు.





# 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్

**బాపట్ల : మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించి యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్ తెలిపారు.22ఏ నిషేధిత భూములపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.....నిషేధిత భూముల జాబితా నుంచి అర్హులైన వారిని తొలగించే ప్రక్రియ సమర్ధంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని కర్లపాలెం,పిట్టలవానిపాలెం మండలాల నుంచి నమోదైన 48 అర్జీలపై కలెక్టర్ సుదీర్ఘంగా విచారించారు.నమోదైన దరఖాస్తులు,ధ్రువీకరణ పత్రాల నకళ్ళు,భూమి హక్కులకు సంబంధించిన తదితరమైన దస్త్రాలపై విచారణ జరిపారు.అర్హులైన వారి భూమికి హక్కు పత్రాలు ఇస్తామన్నారు.వెబ్ ల్యాండ్,ఆన్ లైన్ ద్వారా భూమికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.నూతన కలెక్టరేట్ కు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన భూమి,భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు,తదితర అంశాలను జోడిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉందన్నారు.ఆ మేరకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు.అలాగే బాపట్లలో హెలిప్యాడ్ స్థలం ఎంపిక చేసి,ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.మే 30 వ తేదిన బాపట్ల పట్టణంలో పెట్రోల్ బంక్ ను ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ,డీఆర్ఓ జీ.గంగాధర్ గౌడ్,బాపట్ల ఆర్డీఓ పీ.గ్లోరియా,ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శేషగిరిరావు,తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌ను కలిసిన మల్లుకుంట సొసైటీ ఛైర్మన్

**ఏలూరు, మే 14 (నేషనలిస్ట్ వాయిస్):**

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ని మల్లుకుంట సొసైటీ ఛైర్మన్ శీలం సాయి వినయ్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాలోని ఎంపీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి మరియు స్థానిక సమస్యలపై వారు చర్చించారు.ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ సాయి వినయ్ ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయి వినయ్‌తో పాటు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపీకి తమ మద్దతును ప్రకటించారు. యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సేవలో ముందుండాలని ఈ సందర్భంగా ఎంపీ ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమంలో భారత్, సత్తిబాబు,మహేష్,రాధా,మల్లిబాబు, సత్యనారాయణ తదితరులు మరియు ఇతర టీడీపీ శ్రేణులు, యువజన విభాగం ప్రతినిధులు ఈ మర్యాదపూర్వక భేటీలో పాల్గొన్నారు.





# కేవీకే ఆధ్వర్యంలో రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన

## - రైతులకు సలహాలు, సూచనలు అందజేసిన కేవీకే శాస్త్రవేత్త అర్చన

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఐసీఏఆర్ –అటారి జోన్‌౮ పరిధిలోని దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో గురువారం సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖరీఫ్2026 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కె.అర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో సమతుల్య ఎరువులను వినియోగించటం వల్ల నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. పంట దిగుబడి, నాణ్యత కూడా మెరుగుపడుతాయని చెప్పారు. నేల పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి, అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులతో(గ్రీన్ మ్యాన్యూరింగ్) నేలలో సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. రైతులు పలు సమస్యలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 45 మంది రైతులు పాల్గొన్నారు.



# మంత్రి రామానాయుడుతో డా. దాసరి శ్యామ్ భేటీ చింతలపూడి సాగునీటి కష్టాలపై వినతి

**అమరావతి:మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణే ధ్యేయంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు చొరవ తీసుకున్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఆయన చాంబర్‌లో మాజీ ఎమ్మెల్యే గంటా మురళితో కలిసి కలిశారు. నియోజకవర్గంలోని రైతాంగ సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టులపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డా. దాసరి శ్యామ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చింతలపూడి నియోజకవర్గంలోని కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ ప్రాజెక్టు అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. గేట్ల మరమ్మతులు చేపట్టకపోవడం, కాలువల్లో పూడిక పేరుకుపోవడం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందడం లేదని మంత్రికి వివరించారు. అలాగే తక్షణమే నిధులు మంజూరు చేసి పూడికతీత పనులు చేపట్టాలని, తద్వారా ఆయకట్టు రైతులకు భరోసా కల్పించాలని కోరారు. అంతేకాకుండా ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం మద్ది ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవాలని మంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. డా. దాసరి శ్యామ్ అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకంపై మంత్రి కీలక ప్రకటన చేశారు. "ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. డాక్టర్ శ్యామ్ కోరినట్లుగా, రానున్న కొద్ది నెలల్లోనే పనులు ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం," అని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్యామ్ చంద్ర శేషు మీడియాకు వెల్లడించారు. అలాగే చింతలపూడి ప్రాంత ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తానని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా డా. దాసరి శ్యామ్ స్పష్టం చేశారు.



# పోలవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పోలవరం:మే 14(నేషనలిస్ట్ వాయిస్)**

పోలవరం 11 కేవీ ఫీడర్ పరిధిలో అత్యవసర మరమ్మతులు మరియు చెట్ల కొమ్మల నరికివేత (ట్రీ కటింగ్) పనుల కారణంగా శుక్రవారం (మే 15) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తేదీ: మే 15, శుక్రవారం సమయం: ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు. అలాగే ప్రభావిత ప్రాంతాలు: పోలవరం, రామయ్యపేట, కృష్ణారావుపేట అని తెలిపారు. అంతేకాకుండా వినియోగదారులకు సూచన చేస్తూ విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల దృష్ట్యా పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మరమ్మత్తు పనులను నిర్ణీత సమయం లోపే పూర్తి చేసి, సరఫరాను పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. "విద్యుత్ వ్యవస్థ మెరుగుదల కోసం చేపడుతున్న ఈ పనులకు ప్రజలు, వినియోగదారులు సహకరించాలి." అని పీర్ అహ్మద్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తెలిపారు.



# చక్కెర ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం ఎగుమతులను నిషేధిస్తూ ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,మే14 (నేషనలిస్ట్ వాయిస్)**

పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది.

# పెదవేగి ఎస్ఐ 'ప్రతాపం'.. యువకుడిపై విచక్షణారహితంగా దాడి!

**ఏలూరు, మే 14: (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పెదవేగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాకీల దాష్టీకం వెలుగుచూసింది. తనను అకారణంగా కొట్టారంటూ రాజా అనే యువకుడు పెదవేగి ఎస్ఐ హరిగోపాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం బాధితుడు ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడు రాజా తెలిపిన వివరాల ప్రకారం.. ఒక కార్యక్రమానికి వెళ్లి అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో తాను మద్యం సేవించి ఉన్నానని, పోలీసులను చూడగానే భయంతో అక్కడి నుండి బైక్‌పై పారిపోయానని రాజా తెలిపారు. పోలీసులకు దొరకకుండా సమీపంలోని ఒక భవనం పైకి వెళ్లి దాక్కున్నట్లు పేర్కొన్నారు. తమను చూసి పారిపోవడంతో రాజాను దొంగగా అనుమానించిన ఎస్ఐ హరిగోపాల్ తన సిబ్బందితో కలిసి వెంబడించారు. భవనంపై దాక్కున్న రాజాను పట్టుకుని, అతను ఎంత మొరపెట్టుకున్నా వినకుండా విచక్షణారహితంగా చితకబాదారని బాధితుడు ఆరోపించారు. "నేను దొంగను కాదని, భయంతోనే పారిపోయానని ఎంత చెప్పినా వినలేదు. ఎస్ఐ హరిగోపాల్ నన్ను దారుణంగా కొట్టారు." అని బాధితుడు రాజా తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి తల్లి కన్నీరుమున్నీరయ్యారు. "తప్పు చేసి పారిపోతే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి కానీ, ఇంత దారుణంగా



కొడతారా?" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి సోదరుడు మాట్లాడుతూ.. ఈ విషయంపై ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని, తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడి పరిస్థితిని చూసి స్థానికులు పోలీసుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన - జనసేన నాయకులు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు జనసేన నాయకులు గురువారం తాడేపల్లిగూడెం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 35వ వార్డుకు చెందిన నీలపాల దినేష్, జనసేన నాయకులతో కలిసి తాడేపల్లిగూడెం సీఐ రవి కుమార్ కి ఫేస్ బుక్ లో డిజిటల్ క్రియేటర్ నవీన్ కుమార్ గౌడ్ అనే ఐడి ఉన్నటువంటి వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో నవీన్ కుమార్ గౌడ్ అనే వ్యక్తి తరచూ జనసేన పార్టీ అధ్యక్షుల వారి పైన జనసేన పార్టీ నాయకులు, కార్య కర్తలపై అనుచిత వ్యాఖ్యలతోపాటు వ్యక్తిగతంగా విమర్శిస్తూ దుర్భాషలు చేస్తున్నాడని తెలియజేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జనసేన బాహుబలి అంటే బొలిశెట్టి శ్రీనివాస్ అని, పేరుకు తగ్గట్టు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో ముందుండే వ్యక్తి అని తెలియజేశారు. సోషల్ మీడియాలో హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవని, రాజకీయ విభేదాలు ఉండడం ప్రజాస్వామ్యంలో సహజమని, కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ ప్రజలకు మంచి చేస్తున్న ఎమ్మెల్యేపై ఓర్వలేక సంస్కారహీనమైన రీతిలో ప్రవర్తించటం నేరమని, చాలా దారుణమని, ఇటువంటి వాటిని



తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన నాయకులు చెప్పారు. అనుచితవ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి సురేష్, పుల్లా బాబి,కే శవబట్ల విజయ్, అత్తిలి బాబి, బైనపాలెపు ముకేష్, మద్దాల నరసింహ, కొనకళ్ల హరినాథ్, కామిశెట్టి శ్రీనివాస్, అంగిన హరికృష్ణ, వాకా నాని, దంగేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

## - గుండెపోటుతో పడిపోయిన వ్యక్తిని సొంత వాహనంలో ఆసుపత్రికి తరలింపు

## - సమయస్ఫూర్తి ప్రదర్శించినా దక్కని బాధితుడి ప్రాణం





**ఏలూరు,మే 14(నేషనలిస్ట్ వాయిస్)**

ప్రజా ప్రతినిధి అంటే కేవలం హోదా మాత్రమే కాదు, అది బాధ్యతతో కూడిన సేవ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరోసారి నిరూపించారు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు ఆయన చూపిన చొరవ, మానవతా దృక్పథం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది. బుధవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో దెందులూరు మండలం గంగన్నగూడెంలో ఒక వివాహ వేడుకకు హాజరై, ఎంపీ మహేష్ కుమార్ ఏలూరుకు తిరిగి వస్తున్నారు. సోమవరప్పాడు గ్రామం వద్దకు రాగానే, రోడ్డుపై ఒక ద్విచక్ర వాహనదారుడు పడిపోయి ఉండటం, పక్కనే మరో వ్యక్తి నిస్సహాయ స్థితిలో ఉండటాన్ని ఎంపీ గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి, బాధితుడి వద్దకు వెళ్లారు. అప్పటికే అక్కడ గుమిగూడిన వారు అది రోడ్డు ప్రమాదం అని భావించారు. అయితే బాధితుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేకపోవడం, ఆయన ఫిట్స్‌తో కొట్టుకుంటూ ఉండటాన్ని గమనించిన ఎంపీ, క్షణం కూడా ఆలస్యం చేయకూడదని నిర్ణయించుకున్నారు. అంబులెన్స్ కోసం ఎదురుచూస్తే సమయం వృథా అవుతుందని భావించి, వెంటనే బాధితుడిని తన సొంత వాహనంలోనే ఎక్కించారు. తన వ్యక్తిగత సిబ్బందిని తోడుగా ఇచ్చి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. వాహనం ఆసుపత్రికి చేరుకునేలోపే ఎంపీ మహేష్ కుమార్ స్వయంగా ఆసుపత్రి వర్గాలకు ఫోన్ చేసి సమాచారం అందించారు. అత్యవసరంగా మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. ఎంపీ కాల్‌తో అప్రమత్తమైన వైద్య సిబ్బంది, వాహనం రాగానే బాధితుడిని లోపలికి తీసుకెళ్లి పరీక్షించారు. వైద్యులు పరీక్షించిన అనంతరం బాధితుడు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఫిట్స్‌తో పాటు తీవ్రమైన గుండెపోటు రావడంతో మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు వెల్లడించారు. మృతుడిని ఏలూరు శివారులోని పతేబాడ గ్రామానికి చెందిన గంటా సుబ్బారావు (60) గా గుర్తించారు. పక్కనే మనిషి ప్రాణాపాయంలో ఉన్నా పట్టించుకోని నేటి రోజుల్లో, అర్ధరాత్రి వేళ బాధితుడిని కాపాడేందుకు ఎంపీ పడిన తాపత్రయం చూసి స్థానికులు మరియు ఆసుపత్రి వర్గాలు ఆయనను అభినందిస్తున్నాయి. ప్రాణం దక్కకపోయినా, ఆయన చూపిన మానవత్వం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# పోలవరం సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నసమారాధన

## - దాతలు జల్లేపల్లి సాయిబాబు, లక్ష్మీకాంతం దంపతులు






**జీలుగుమిల్లి, మే 14 (నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రంలో ఎలానినో ప్రభావం వల్ల తలెత్తే తీవ్ర ఉష్ణోగ్రతలు, వర్షపాత లోటు నుంచి పాడి పశువులను సంరక్షించేందుకు కూటమి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం జీలుగుమిల్లిలో పశువైద్యశాల నూతన భవనాన్ని ప్రారంభించి, రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణాను పంపిణీ చేశారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, పశువులలో పాల దిగుబడి తగ్గకుండా, వ్యాధి నిరోధక శక్తి క్షీణించకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. అధికారుల వివరాల ప్రకారం:పశువుల కోసం ప్రత్యేక తాగునీటి తొట్టెల ఏర్పాటు అలాగే గోకులం షెడ్ల నిర్మాణం ద్వారా ఎండల నుండి రక్షణ. అంతేకాకుండా ఉపాధి హామీ అనుసంధానం: ద్వారా మేలుజాతి పశుగ్రాసం పెంపకానికి ప్రోత్సాహం అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాడి రైతు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

"ఎలానినో ప్రభావంతో పశువులు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. రైతులు అప్రమత్తంగా ఉండి పశువులకు పోషకాహారం అందించాలి. క్షేత్రస్థాయిలో పశు సంవర్ధక శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సూచనలు అందించాలి" అని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిర్రి కృష్ణయ్య, బీజేపీ నాయకులు ఛత్రాతి ప్రసాద్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సాయి బుచ్చిరావు, డాక్టర్ సాయి, ఏవి సత్యనారాయణ, రత్నకుమారి, ఎన్ రాజు మరియు కూటమి నాయకులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గూడెల్లి వెంకట్రావు ఎన్నిక

**టి. నరసాపురం, మే 14:(నేషనలిస్ట్ వాయిస్)**



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గూడెల్లి వెంకట్రావు ఎన్నికయ్యారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఈనెల 11, 12, 13 తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మహాసభల ముగింపు సందర్భంగా ప్రకటించిన నూతన కార్యదర్శి వర్గం మరియు కమిటీలో వెంకట్రావుకు చోటు దక్కింది. ఈ సందర్భంగా గూడెల్లి వెంకట్రావు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. గత కొంతకాలంగా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ కూలీల సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు.ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం మరియు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మికుల హక్కుల రక్షణ కోసం, వారికి అందాల్సిన ప్రభుత్వ ఫలాల కోసం సంఘం తరపున గళం ఎత్తుతామని తెలిపారు.అలాగే వెంకట్రావు రాష్ట్ర కమిటీకి ఎన్నికవ్వడం పట్ల మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# పిడిఎస్ రైస్ అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారులు దాడి

## - ఐదున్నర టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం పట్టణంలోని మామిడి చెరువు సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ రైస్ నిల్వలపై గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడి చేశారు. అక్రమంగా నిల్వ చేసిన ఐదున్నర టన్నుల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడు చల్ల సుధీర్ పై 6ఏ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ దాడిలో విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు, తాడేపల్లిగూడెం సివిల్ సప్లై డీటీ అన్నపూర్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వీఆర్వోలు సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# మురుగు నీటిలో 'బాపూజీ' స్కూల్ విద్యార్థుల ప్రాణాలతో పంచాయతీ చెలగాటం!

## - చదువుల గుడి ముందే మురుగు కుంటలా?

## పసిపిల్లల ప్రాణాలతో పంచాయతీ ఆటలా?"





**జంగారెడ్డిగూడెం మే 14**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లిలోని బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందు నరకం కనిపిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తం చేసి, పాఠశాల ముందే మురుగు నిలిచేలా చేసిన పంచాయతీ తీరుపై పాఠశాల యాజమాన్య ప్రతినిధి తందూర్తి దుర్గయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొంగల చెరువుకు వెళ్లాల్సిన కాలువను మధ్యలోనే పూడ్చివేయడం వల్ల, మురుగునీరు వెళ్లే దారి లేక పాఠశాల ద్వారం వద్దే 'మినీ చెరువు'లా తయారైంది. ఎర్ర కాలువ చెరువులో చేపల పొట్టు, నత్తల పెంకులు, కుళ్ళిన పూలు వేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయింది.నిల్వ ఉన్న మురుగు నీటిలో దోమలు వృద్ధి చెంది, పసిపిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని దుర్గయ్య ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే నిలిచిపోయిన నీటిని తొలగించి, డ్రైనేజీ కాలువకు అడ్డుగా ఉన్న అడ్డంకులను తొలగించాలి. చెరువును డస్ట్ బిన్‌లా వాడుతున్న వారిపై కఠినమైన జరిమానాలు విధించాలి. గ్రామంలో చెత్త సేకరణ వాహనాలను క్రమం తప్పకుండా నడపాలి. "విద్యార్థుల ఆరోగ్యం పాడైతే బాధ్యత ఎవరిది? పంచాయతీ అధికారులు నిద్ర వీడి తక్షణమే ఈ మురుగు నరకం నుండి మా




పాఠశాలను, విద్యార్థులను కాపాడాలి." అని తందూర్తి దుర్గయ్య తెలిపారు.

# మహిళకు కుట్టు మిషన్ అందజేత

**బాపట్ల : మే 14 (నేషనలిస్ట్ వాయిస్ )**


కుట్టు వృత్తి మహిళలకు ఇంటి నుంచే ఉపాధి కల్పించే మంచి అవకాశమని కృతి ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని పేర్కొన్నారు.గురువారం బాపట్ల జిల్లా చీరాల మండలం పాపరాజుతోటలో నివాసం ఉంటున్న మామిడి శ్రీలక్ష్మికి ఫౌండేషన్ సభ్యుల సహకారంతో కుట్టు మిషన్ ను వెంకట అశ్విని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మామిడి శ్రీలక్ష్మికి పోలియో ఉన్న సరే ఆర్థిక పరిస్థితుల కారణంగా టైలరింగ్ చేస్తూ,జీవనం సాగిస్తున్నారని అన్నారు. కుట్టు మిషన్ పాడవటం వలన కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది ఉందని కృతి ఫౌండేషన్ ను కుట్టు మిషన్ ఇప్పించమని సహాయం అడగగా తమ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో రూ. 7,500 విలువ గల కుట్టు మిషన్ ను అందజేయడం జరిగిందని తెలిపారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబనకు తోడ్పడే లక్ష్యంతో శ్రీలక్ష్మికి కుట్టు మిషన్ పంపిణీ చేశామని అన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మే 14 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా 4 వ రోజు పూర్వ విద్యార్థులతో అలుమ్ని సమావేశం మరియు పేరెంట్స్ స్టూడెంట్స్ కమిటీ సమావేశం మరియు కాలేజీ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా నిర్వహించిన అలుమ్ని సమావేశం లో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తాము చదువుకున్న కళాశాల గురించి మరియు తమ పూర్వ అనుభవాలను అంతే కాకుండా డిగ్రీ తరువాత తాము సాధించిన విజయాలను కూడా ఈ సమావేశం లో అందరితో పంచుకోవడం జరిగింది. తదుపరి జరిగిన పేరెంట్స్ సమావేశం లో విద్యార్థుల తల్లి దండ్రులు కళాశాల గురించి మరియు తమ పిల్లల విద్య గురించి తమ తమ అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది. చివరగా జరిగిన కాలేజీ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్ కమిటీ సమావేశం లో అహ్మద్ అలీ, దేవానంద్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యం యస్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగానే ఈ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వలన టీచర్ స్టూడెంట్స్ మరియు పేరెంట్స్ మధ్య సుహృద్భావం అయిన వాతావరణం ఏర్పడడమే కాకుండా కళాశాల అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కృషి వల్లనే కలశాల ఈ స్థాయిలో ఉందని తెలిపారు. వారి బంగారు భవిష్యత్ కోసం కళాశాల ఎప్పటికీ పాటుపడుతుందని ఈ విషయం లో ఎలాంటి తేడా ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్దన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు మరియు కలశాల అభివృద్ధి లో అందరూ కూడా పాలు పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీచింగ్






స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ తూడూరు దత్తాత్రేయ పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీగుంటలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న కూటమి నాయకులు

**టి. నర్సాపురం, మే 14:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టి. నర్సాపురం మండల పరిధిలోని ఏపీగుంట గ్రామంలో గురువారం ఉపాధి హామీ కరువు పనులను పంచాయతీ కూటమి నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు కాల్నేడి రాంబాబు, పూసం అంజిబాబు, జనసేన నాయకులు చింతలపూడి నవీన్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేష్, సిద్ధ శీను, ఇష్టిన వీరబాబు తదితరులు హాజరై పార పట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు: ఎండ దెబ్బ తగలకుండా పనులను త్వరగా పూర్తి చేసుకుని నీడకు చేరుకోవాలి అని అలాగే ముఖ్యంగా పని ప్రదేశంలో నీరు, నీడ సౌకర్యాలను వినియోగించుకోవాలని అంతేకాకుండా ఉపాధి కూలీలకు సంబంధించి ఆధార్ అప్‌డేట్ లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు కూలీలు పాల్గొన్నారు.





# టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా లోకేష్

## రూ. 5 లక్షల భీమా చెక్కు పంపిణీ

**పోలవరం (గూటాల), మే 14:(నేషనలిస్ట్ వాయిస్)**

కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని ఏపీ ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు, గురువారం గూటాల గ్రామంలో దివంగత పార్టీ కార్యకర్త నున్న రాంబాబు కుటుంబానికి పార్టీ తరపున మంజూరైన ప్రమాద భీమా చెక్కును ఆయన అందజేశారు. అలాగే పార్టీ కోసం నిరంతరం శ్రమించిన రాంబాబు అకాల మరణం పార్టీకి తీరని లోటని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన భార్య, నామినీ అయిన లక్ష్మి అనుషకు రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయల) భీమా పత్రాన్ని అందజేస్తూ, పార్టీ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కష్టాల్లో భాగస్వాములు కావడం తమ బాధ్యతని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: పాపోలు రాత్తయ్య (టీడీపీ మాజీ అధ్యక్షులు), సత్య నారాయణ (మండల తెలుగుయువత), ఏనుగుల శ్రీను, ఎలీప్ అచ్చిబాబు నున్న నరసన్న, కొవ్వెటి ముస్కలయ్య, సంబ సత్యనారాయణ తదితరులు



పాల్గొన్నారు. అంతేకాకుండా నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఈ భీమా పథకం కార్యకర్తల కుటుంబాల్లో కొండంత ధైర్యాన్ని నింపుతోందని స్థానిక నేతలు

# పోలవరం సాయిబాబా ఆలయంలో ఘనంగా అన్నసమారాధన

## - దాతలు జల్లేపల్లి సాయిబాబు, లక్ష్మీకాంతం దంపతులు

**పోలవరం, మే 14 (నేషనలిస్ట్ వాయిస్):**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పోలవరం గ్రామంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం అన్నస మారాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాత నూతన గూడెం నివాసితులు జల్లేపల్లి సాయిబాబు - లక్ష్మీకాంతం దంపతుల కుమారుడు చిరంజీవి ప్రదీప్, వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. బాబా దర్శనార్థం వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ఈ అన్నసమారాధనలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ పరిసరాలన్నీ భజనలు, ఆధ్యాత్మిక కీర్తనలతో మార్మోగుతూ భక్తిభావంతో నిండి పోయాయి. సమాజ సేవలో భాగంగా జల్లేపల్లి కుటుంబం చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు, భక్తులు కొనియాడారు. అలాగే "శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్షాలు, దివ్య ఆశీస్సులు ఈ కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలి" అని పలువురు ఆకాంక్షించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు శ్రీ దత్తసాయి సేవా సంఘం ప్రతినిధులు సమన్వయకర్తలుగా వ్యవహరించి తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అంతా ఎంతో ప్రశాంతంగా,



ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిసింది.

# అభయాంజనేయ స్వామి అన్నప్రసాద వితరణలో పాల్గొన్న అడపా నాగరాజు

**టి. నర్సాపురం, మే 14: (నేషనలిస్ట్ వాయిస్)**

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల పరిధిలోని ఏపుగుంట గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మరియు సొసైటీ చైర్మన్ అడపా నాగరాజు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిభావంతో పాటు సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ వారు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోరుకొండ వెంకట భద్రం, టి. నర్సాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు పాలేటి సత్తిబాబు, కొరివి శ్రీకాంత్, పంజా శ్రీరంగంలతో పాటు కూటమికి చెందిన పలువురు నాయకులు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.



# బాపట్ల బీచ్ అభివృద్ధిలో ప్రజాభిప్రాయం, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## - జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య

**బాపట్ల : మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**

బాపట్ల బీచ్ అభివృద్ధి పనులపై ఇటీవల వ్యక్తమవుతున్న వివాదాలు,ప్రజల్లో నెలకొన్న ఆందోళనలపై జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య స్పందించారు. గురువారం బాపట్ల పట్టణంలోని పార్టీ జిల్లా కార్యా లయంలో ఆయన మీడియా ప్రతి నిధులతో మాట్లాడుతూ..... బాపట్ల సూర్య లంక బీచ్ అభివృద్ధి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, పారదర్శకంగా జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాపట్ల బీచ్ కు రూపొందించిన లోగో విషయంలో ప్రజాబి, ప్రాయాలను పరిగణలోకి తీసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజధాని అమరావతి లోగో రూపాకల్పనలో ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన విధంగా,బాపట్ల బీచ్ లోగో విషయంలో కూడా ప్రజల సూచనలు,అభిప్రాయాలు తీసుకోవాలని పర్రె కోటయ్య డిమాండ్ చేశారు. అలాగే బీచ్ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనుల నాణ్యతపై వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని,ధీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్,స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి,ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.




# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రామ్, లక్ష్మణ్ లు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 14 (నేషనలిస్ట్ వాయిస్)**


రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో తెలుగు యువత పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు పసుమర్తి రామ్ లక్ష్మణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు యువత ద్వారా ఇప్పటివరకు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయనున్న కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వారు తీసుకెళ్లారు.










# మనీశ్ పాండే స్టన్నింగ్ క్యాచ్.. నోరెళ్లబెట్టిన కోహ్లీ.. ఇదిగో వీడియో!

గాల్లోకి ఎగిరి ఒంటి చేత్తో బంతిని అందుకున్న వైనం పాండే క్యాచ్ చూసి నివ్వెరపోయిన విరాట్ కోహ్లీ ఐపీఎల్ 2026కే బెస్ట్ క్యాచ్ అంటూ కామెంటేటర్ల ప్రశంస క్యాచ్ అనంతరం పాండేను ఆలింగనం చేసుకున్న కోహ్లీ రాయ్‌పూర్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఫీల్డర్ మనీశ్ పాండే అసాధారణమైన క్యాచ్‌తో అందరినీ అవాక్కయ్యేలా చేశాడు. ఈ క్యాచ్ చూసి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న విరాట్ కోహ్లీ సైతం నివ్వెరపోయాడు.ఆర్సీబీ 193 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా కార్తీక్ త్యాగి వేసిన బంతిని బ్యాటర్ టిమ్ డేవిడ్ కట్ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బ్యాట్‌ను తాకిన బంతి అత్యంత వేగంగా బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న మనీశ్ పాండే, రెప్పపాటులో స్పందించాడు. తన ఎడమవైపునకు గాల్లోకి ఎగిరి, డైవ్ చేస్తూ ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా అందుకున్నాడు. స్టన్నింగ్ క్యాచ్ చూసి బౌలర్ కార్తీక్ త్యాగి నమ్మలేనట్టు తలపై చేతులు పెట్టుకున్నాడు. నాన్-స్ట్రైకర్‌గా ఉన్న విరాట్ కోహ్లీ కూడా నివ్వెరపోయాడు. కామెంటేటర్లు ఈ క్యాచ్‌ను 'క్యాచ్ ఆఫ్ ఐపీఎల్ 2026'గా అభివర్ణించారు. ఆ అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసం తర్వాత విరాట్ కోహ్లీ స్వయంగా పాండే వద్దకు వెళ్లి అతడిని ఆలింగనం చేసుకుని అభినందించడం క్రీడాస్ఫూర్తిని చాటింది.

# రాణించిన ప్రభ్‌సిమ్రన్, ఒమర్జాయ్... సరిగ్గా 200 పరుగులు చేసిన పంజాబ్

ముంబై ఇండియన్స్‌కు 201 పరుగుల లక్ష్యం నిర్దేశించిన పంజాబ్ కింగ్స్‌హాఫ్ సెంచరీతో రాణించిన ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ ముంబై బౌలర్లలో నాలుగు వికెట్లతో చెలరేగిన శార్దూల్ ఠాకూర్‌చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అజ్మతుల్లా ఒమర్జాయ్‌శార్దూల్ దెబ్బకు తడబడినా.. చివరికి భారీ స్కోరు సాధించిన పంజాబ్‌ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (57) అద్భుతమైన హాఫ్ సెంచరీతో రాణించగా, చివర్లో అజ్మతుల్లా ఒమర్జాయ్ (38) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో ఆకట్టుకున్నాడు.టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ముంబైకి పంజాబ్ ఓపెనర్లు శుభారంభం అందించారు. ముఖ్యంగా ప్రభ్‌సిమ్రన్ సింగ్ కేవలం 32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే, ప్రభ్‌సిమ్రన్ ఔటైన తర్వాత పంజాబ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తడబడింది. శార్దూల్ ఠాకూర్ తన ఒకే ఓవర్లో శ్రేయస్ అయ్యర్, సూర్యాంశ్ షెడ్గే వికెట్లు తీసి పంజాబ్‌ను దెబ్బకొట్టాడు. దీంతో పంజాబ్ 140 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఈ దశలో అజ్మతుల్లా ఒమర్జాయ్ అద్భుతంగా ఆడాడు. కేవలం 17 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచాడు. అతనికి తోడుగా విష్ణు వినోద్ (15), జేవియర్ బార్ట్‌లెట్ (18) కూడా చివరి ఓవర్లలో విలువైన పరుగులు జోడించడంతో పంజాబ్ 200 పరుగుల మార్కును అందుకుంది. ముంబై బౌలర్లలో శార్దూల్ 4 వికెట్లు, దీపక్ చాహర్ 2 వికెట్లు తీశారు. ముంబై ఇండియన్స్ ఈ భారీ లక్ష్యాన్ని ఎలా ఛేదిస్తుందో చూడాలి.







# ఐపీఎల్: ముగ్గురు కెప్టెన్లపై వేటుకు వేళాయే?

ఐపీఎల్‌లో వరుస వైఫల్యాలు.. ముగ్గురు కెప్టెన్లపై వేటుకు రంగం సిద్ధం ఢిల్లీ సారథిగా అక్షర్ పటేల్ విఫలం.. బ్యాటింగ్, బౌలింగ్‌లో పేలవ ప్రదర్శన లక్నోను గెలిపించలేకపోతున్న పంత్.. కెప్టెన్సీ భారం, ఫామ్ కోల్పోయిన వైనం కేకేఆర్‌కు భారంగా మారిన రహానే.. తక్కువ స్ట్రైక్ రేట్‌తో జట్టుకు నష్టం తదుపరి సీజన్‌లో వీరి కెప్టెన్సీ కొనసాగడంపై నెలకొన్న అనుమానాలు ఐపీఎల్ ప్రస్తుత సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, మూడు ఫ్రాంచైజీలలో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వరుసగా రెండు సీజన్లలో జట్లను ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో దారుణంగా విఫలమైన ముగ్గురు కెప్టెన్ల పదవులకు గండం ఏర్పడింది. ఈ నెలాఖరులో సీజన్ ముగిశాక అక్షర్ పటేల్, రిషభ్ పంత్, అజింక్యా రహానే తమ కెప్టెన్సీలను కోల్పోవడం ఖాయమని ఫ్రాంచైజీ వర్గాల సమాచారం.లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) ఇప్పటికే అధికారికంగా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో వరుసగా రెండుసార్లు విఫలమైన కెప్టెన్‌గా రిషభ్ పంత్ ముందున్నాడు. ఇక అజింక్యా రహానే నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) కూడా దాదాపుగా రేసు నుంచి తప్పుకున్నట్లే. ఈ నేపథ్యంలో వీరి కెప్టెన్సీ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.సారథిగా, ఆటగాడిగా విఫలమైన అక్షర్ పటేల్‌ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ ప్రదర్శన అత్యంత నిరాశాజనకంగా ఉంది. ఈ సీజన్‌లో 9 ఇన్నింగ్స్‌లలో కేవలం 112.50 స్ట్రైక్ రేట్‌తో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఇన్నింగ్స్‌లో 56 పరుగులు రాగా, మిగిలిన 8 ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 44 పరుగులే చేయడం అతని వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. బౌలింగ్‌లోనూ 12 మ్యాచ్‌లలో 36 ఓవర్లు వేసి 10 వికెట్లు పడగొట్టాడు. ఎకానమీ రేటు (8.08) పర్వాలేదనిపించినా, కీలక సమయాల్లో తనకు తాను తక్కువగా బౌలింగ్ అవకాశాలు ఇచ్చుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది.వచ్చే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్య బాధ్యతలు జీఎంఆర్ నుంచి జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు బదిలీ కానున్నాయి. అక్షర్ నాయకత్వ పటిమను నిరూపించుకోవడంలో విఫలమవ్వడం, కీలక నిర్ణయాల కోసం కోచింగ్ సిబ్బంది హేమంగ్ బదానీ, వేణుగోపాల్ రావులపై ఆధారపడటం వంటి కారణాలతో వచ్చే ఏడాది అతను కెప్టెన్‌గా కొనసాగడం అసాధ్యమని ఐపీఎల్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అభిషేక్ పోరెల్ వంటి ప్రతిభావంతుడిని పక్కనపెట్టడం, మాధవ్ తివారీ వంటి ఆల్‌రౌండర్‌ను సరిగ్గా ఉపయోగించుకోకపోవడం వంటి నిర్ణయాలు కూడా అతని కెప్టెన్సీకి మైనస్‌గా మారాయి. 2027 మెగా వేలంలో ఆటగాడిగా అక్షర్‌ను అట్టిపెట్టుకున్నా, కెప్టెన్‌గా మాత్రం అవకాశం లేనట్లే.కెప్టెన్సీ భారంతో కుంగిపోతున్న పంత్ రిషభ్ పంత్‌కు కెప్టెన్సీ సరిపడటం లేదనేది ఫ్రాంచైజీ క్రికెట్‌లో బహిరంగ రహస్యం. అతనిపై వేల టన్నుల భారం ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ సీజన్‌లో 11 మ్యాచ్‌లలో 138 స్ట్రైక్ రేట్‌తో కేవలం 251 పరుగులు చేసి, 9 సిక్సర్లు మాత్రమే కొట్టడం అతని పేలవ ఫామ్‌కు అద్దం పడుతోంది. లక్నో యజమాని సంజీవ్ గోయెంకా భారీ మొత్తం వెచ్చించి ఆటగాళ్లను కొనుగోలు చేస్తారు, కానీ అంతేస్థాయిలో ఫలితాలను ఆశిస్తారు. వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించకపోవడం ఆయనకు తీవ్ర అసంతృప్తిని కలిగించింది.అర్షిన్ కులకర్ణి వంటి ఆటగాడిని ఓపెనర్‌గా పంపడం, దేశవాళీ టీ20లలో 130 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ ఉన్న హిమ్మత్ సింగ్‌కు పదేపదే అవకాశాలివ్వడం, ఆయుష్ బదోనిని టాప్ ఆర్డర్‌లో ఆడించడం వంటి వ్యూహాత్మక కారణమయ్యాయి.

# పంజాబ్‌తో పోరు.. ముంబై ఇండియన్స్ కి తొలిసారి కెప్టెన్‌గా బుమ్రా




పంజాబ్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబైగాయంతో హార్దిక్, వ్యక్తిగత కారణాలతో సూర్యకుమార్ దూరంముంబై ఇండియన్స్‌కు తొలిసారి కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రాప్లేఆఫ్స్ రేసులో నిలవడానికి పంజాబ్‌కు ఈ మ్యాచ్ కీలకంముంబై ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమణధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడం, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకపోవడంతో, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలిసారిగా ముంబై జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు.టాస్ గెలిచిన అనంతరం బుమ్రా మాట్లాడుతూ... "చల్లని వాతావరణం కారణంగా పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం. మిగిలిన మూడు మ్యాచ్‌లలో స్వేచ్ఛగా ఆడి, కొన్ని జట్ల అవకాశాలను దెబ్బతీస్తాం" అని తెలిపాడు. మరోవైపు, పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, తాము కూడా బౌలింగ్ తీసుకోవాలనే అనుకున్నామని చెప్పాడు. పంజాబ్ జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. హర్‌ప్రీత్ బ్రార్, జేవియర్ బార్ట్‌లెట్, అజ్మతుల్లా ఒమర్జాయ్‌లకు తుది జట్టులో చోటు దక్కింది.ఈ ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రస్థానం ఆరంభంలో అద్భుతంగా సాగింది. తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు గెలిచి పటిష్ఠంగా కనిపించినా, ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిపోయి ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుతం 11 మ్యాచ్‌లలో 13 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న పంజాబ్‌కు ఈ మ్యాచ్ గెలవడం అత్యంత కీలకం. మరోవైపు, ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. 11 మ్యాచ్‌లలో కేవలం 6 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, మిగిలిన మ్యాచ్‌లలో గెలిచి గౌరవంగా టోర్నీని ముగించాలని చూస్తోంది.జట్ల వివరాలు:ముంబై ఇండియన్స్: రియాన్ రికెల్టన్ (వి), నమన్ ధీర్, తిలక్ వర్మ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా (సి), రఘు శర్మ.
ఇంపాక్ట్ సబ్స్: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, క్రిష్ భగత్, ట్రెంట్ బౌల్ట్.పంజాబ్ కింగ్స్: యజువేంద్ర చాహల్.

# టీమిండియా ఎ జట్టుకు కెప్టెన్ గా తిలక్ వర్మ... యువ ఆటగాళ్లకు చోటు



భారత్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ 'ఏ' ముక్కోణపు సిరీస్‌రియాన్ పరాగ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలువైభవ్ సూర్యవంశీకి చోటువచ్చే నెల శ్రీలంకలో జరగనున్న వన్డే ట్రై-సిరీస్‌లో స్టార్ ఎడమచేతి వాటం ఆటగాడు తిలక్ వర్మ ఇండియా 'ఏ' పురుషుల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ 'ఏ' జట్టు కూడా పాల్గొంటున్న ఈ సిరీస్ కోసం బీసీసీఐ గురువారం భారత ఎ జట్టును ప్రకటించింది.యువ ఆటగాడు రియాన్ పరాగ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించింది. దేశవాళీ క్రికెట్‌లో రికార్డులు సృష్టించిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కూడా భారత్ 'ఏ' జట్టులోకి ఎంపికయ్యాడు.భారత 'ఏ' జట్టులో హిట్టర్లకు కొదవలేదు. ఓపెనర్‌గా అభిషేక్ శర్మ విధ్వంస బ్యాటింగ్‌కు సిద్ధంగా ఉండగా, మిడిల్ ఆర్డర్‌లో ఆయుష్ బదోని, రమణ్‌దీప్ సింగ్ వంటి ఫినిషర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో స్పిన్, ఫేస్ విభాగాల్లో యువ ఆటగాళ్లకు పెద్దపీట వేశారు. ఈ ముక్కోణపు సిరీస్ టైటిల్ కోసం మాత్రమే కాకుండా, యువ ఆటగాళ్ళకు సీనియర్ జట్టులోకి వెళ్ళడానికి మంచి అవకాశం. జూన్ 9వ తేదీన ముక్కోణపు పోరు ప్రారంభం కానుంది.ఇండియా 'ఏ' స్క్వాడ్ తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, నిషాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యవంశ్ షెడ్జె, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కుమార్ కుషాగ్ర, విప్రజ్ నిగమ్, యష్ ఠాకూర్, యుధ్ వీర్ సింగ్, అన్షుల్ కాంబోజ్, అర్షద్ ఖాన్ ఉన్నారు.

# మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.






## కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.


## కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు చివరి నిముషంలో షోలు రద్దు




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్ ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' ఇప్పటికే రికార్డుల వేట మొదలుపెట్టినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోల ప్రీ-సేల్స్‌కు భారీ స్పందన లభిస్తోందని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయనుండగా.. జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.




## విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక రష్మిక మందన్న కూడా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తుండగా, తెలుగులో 'మైసా' చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ దూసుకెళ్తోంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656